ఎడతెరిపి లేని వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఓ ప్రకటనలో తెలిపారు.శనివారం జిల్లాలో తహసీల్దార్లు ,మండల అభివృద్ధి అధికారులు,మున్సిపల్ కమిషనర్లు అందరూ అప్రమత్తంగా ఉండాలని,ఎడతెరిపి లేని వర్షాలు,గ్రామాలు,జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయని రానున్న రెండు మూడు రోజులు సైతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినందున ఎక్కడ ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా ఏవైనా సమస్య ఉత్పన్నం అయితే వెంటనే సంబంధిత అధికారికి సమాచారం ఇవ్వాలని కలెక్టరేట్ కార్యాలయం 8416242136టోల్ ఫ్రి నెంబర్‌కు సమచారమివ్వాలని సూచించారు. జిల్లాలో ఎస్పీ గారితో కలిసి జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

పేదలకు సంజీవని సిఎం సహాయ నిధి

మర్పల్లి అగస్టు 31 ప్రభాతవార్త : ముఖ్య మంత్రి సహాయ నీధి పెదలకు సంజీవని లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రవిందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బూచన్‌పల్లి గ్రామం అనుబంద గ్రామం అయినజాజిగుబ్బడి తండాకు చెందిన కరంతోడ్ శ్రీనివాస్ కుమారుడు ఆనారోగ్యం తో బాధపడుతూ హైదారాబాద్ నిమ్స్‌లో ఆస్పత్రిలో చికిత్స కోసం వెళ్లగా అక్కడ డాక్టర్లు రూ1.50 లక్షలు ఖర్చవుతుందని చెప్పడంతో ఈ విషయాన్ని శాసనసభపతి శ్రీగడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసకువెళ్లగా వెంటనే 85 వేల ఎల్‌ఓసి వారికి ఇప్పంచడం జరిగిందని ఆయన చెప్పారు. పార్టీ అధ్యక్షులు టీ.సురేష్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు టి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసిని అందజేస్తున్న ప్రసాద్ కుమార్

శామీర్‌పేటలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

సామాజిక ఆరోగ్యకేంద్రం, బిసి సంక్షేమ గురుకుల స్కూల్, పల్లె దావాఖానాను తనిఖీలు చేసిన కలెక్టర్ గౌతమ్

శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి, పలువురు అధికారులు

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఆగస్టు 31, ప్రభాతవార్త

శామీర్‌పేట మండలంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సుడిగాలి పర్యటన చేశారు. సామాజిక హాస్పిటల్స్‌ను, పల్లె దావాఖానాను, గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీలు చేశారు. శనివారం మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని (సామాజిక హాస్పిటల్)ను, అలియాబాద్‌లోని పల్లె దావాఖానాను, ఆ తరువాత శామీర్‌పేట సమీపంలోని అమీనా కళాశాలలో ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించి వాటిని తనిఖీలు చేసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ శామీర్‌పేటలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో పెషంట్లకు అందించే సేవలను మెరుగుపర్చాలని, ఎంతమంది వైద్యులు, సిబ్బంది ఉన్నారని పనితీరును వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న డెంటల్, ల్యాబ్ విభాగాలను తనిఖీలు చేసి పరిశీలించి వాటి పనితీరును వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ రికార్డులను, రిజిష్టర్స్‌ను ఆయన పరిశీలించారు. వారానికి కనీసం 1500ర్యాపిడ్ కిట్లను ఉపయోగించాలని సూచించారు. డెలివరీ టేబుల్‌ను చూసి అవసరమైన నిధుల కోసం నివేధిక పంపాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. దీనిలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాధస్వామి, డిపి అధికారి డాక్టర్ శ్రీదేవి, ఎంపిడిఓ మమతాబాయి, డిటి సంయుక్త, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత అలియాబాద్‌లోని పల్లె దావాఖానాను జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి తనిఖీ చేశారు. పల్లె దావఖానాలో పేషంట్ల సంఖ్యను పెంచాలన్నారు. ఇంటింటికి సిబ్బంది వెళ్లి పల్లె దావాఖానా వైద్యసేవలను తెలియజేయాలన్నారు. రోజుకు ఎంత మంది పేషంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఓపి పెషంట్లను పెంచేలా ఆశవర్కర్లు కృషి చేయాలన్నారు. రికార్డులను, రిజిష్టర్లను కలెక్టర్ తనిఖీలు చేశారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈడిడి క్యాలండరును వందకాలమ్ రిజిష్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ కేంద్రంలో ప్రసవాలు, వ్యాక్సినేషన్‌ను పెంచాలన్నారు. లేబర్ రూమ్‌ను పరిశీలించి నవీకరణ యంత్రాలను తెప్పించుకోవాలని వైద్యులకు సూచించారు. గత నాలుగు నెలలుగా పేషంట్లకు మందులు, ఇచ్చిన రికార్డుల నమోదు సరిగ్గా లేదని కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రిజిష్టర్ల నిర్వాహణకు తగు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్ గౌతమ్ శామీర్‌పేట సమీపంలోని అమీనా కాలేజీ భవనాల్లో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర)ను సందర్శించి తనిఖీలు చేశారు. బిసి గురుకుల పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ స్కూల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, స్కూల్‌లో అవసరమైన ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. టాయిలెట్స్‌కు కూడ అవసరమైన మరమ్మతు పనులు చేయించాలన్నారు. భోజనశాలలో టేబుళ్లు, కుర్చీలు, విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలన్నారు. భోజనశాలకు వెళ్లె రూట్‌లో మొరంతో నింపాలన్నారు. వీటికి అయ్యే ఖర్చు యజమానికి ఇచ్చే అద్దె 4,5నెలలో కొంచం కొంచంగా మినహించాలని నిర్వాహకులకు సూచించారు. స్టోర్ రూమ్‌ను, పాఠశాల గదులను పరిశీలించి విద్యార్థులతో కలెక్టర్ గౌతమ్ మాట్లాడి చదువు, సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్‌కు వెళ్లె దారిలోనూ రోడ్డు చాలా గుంతలుగా ఉందని కావలిన రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. భోజనశాలను కలెక్టర్ సందర్శించి వంట తయారును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాధస్వామి, డిపి డాక్టర్ శ్రీదేవి, ఎంపిడిఓ మమతాబాయి, డిప్యూటీ తహసీల్దార్ సంయుక్త, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పలువురు సంబంధితఅధికారులు, ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాజ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీలు చేసి విద్యార్థుల చదువును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

కడ్మూరు వద్ద ఈసీనదిలో పారుతున్న వరదనీరు

పొంగుతున్న ఈసీనది

కడ్మూరువద్ద రాకపోకలకు అంతరాయం

పూడూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామం వద్ద ఈసీనది (పెద్దవాగు)లో వరదనీరు ఉధృతంగా ప్రవహించింది.శనివారం తెల్లవారుజామున ఎగువన మండలం పరిధిలోని మంచన్‌పల్లి,కంకల్, మరియాపూర్, మాటుగూడ, పూడుగుర్తి, కడ్మూరు,చింతల్‌పల్లి, నిజాంపేట్ మేడిపల్లి తదితర ప్రాంతాల్లో ఏకధాటిగా కురిసిన వర్షానికి ఈసీనది (పెద్దవాగు)లో ఒక్కసారిగా నీటి ఉధృతి పెరిగింది. ఇదిలా ఉండగా కడ్మూరు గ్రామ సమీపంనుండి ప్రవహించే ఈనది (పెద్దవాగు)పై వంతెన లేకపోవడంతో వరద ఉధృతికి ఈప్రాంతంగుండా ప్రయాణించేవారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, పూడూరు సోమన్‌గుర్తి,రాకంచెర్ల, దేవనోనిగూడ, కెరవెళ్లి, సిరిగాయపల్లి, పెద్ద ఉమ్మెంతాల్, మేడిపల్లి కలాన్,మేడికొండ,చెన్‌గోముల్,అంగడిచిట్టంపల్లి తదితర గ్రామాల్లో కురిసిన వర్షానికి సాకెరోనివాగు, బెండ్లవాగు, మొగిళ్లవాగు, ఒంపుఓడ్క, మామిళ్లఓడ్క తదితర వాగులు, వంకలు పొంగి పొర్లాయి, సాయంత్రం పూటగూడా ఆకాశం మేఘావృతమైఉంది.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పై అధికారులతో సమీక్షా సమావేశం

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 31) : ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌పై అలాగే 4వ దశ పీఎంజిఎస్‌వై ద్వారా 250 జనాభా ఉన్న అన్ని నివాసాలను, తండాలను బీటీ రోడ్డుతో అనుసంధానించడానికి ప్రతిపాదనలు తయారు చేయడం కోసం అన్ని మండలాల ముఖ్య నాయకులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులతో సమస్వయం చేసుకొని ప్రతిపాదనలు తయారు చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులతో పాటు ఎస్సీ, ఎస్టీ ముఖ్య నాయకులు, ఫరూఖ్‌నగర్, కొత్తూరు పంచాయతీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ విధానాలతోనే అవస్థలు

ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జ్ఞానేశ్వర్

శంషాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త గత టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన విధానాల కారణంగానే గురుకుల పాఠశాలలు విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలంగాణ రా ష్ట్రం ముదిరాజ్ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆరోపించారు. శుక్రవారం పాలమాకుల గురుకుల పాఠశాల విద్యార్థులు రహదారిపై ఆందోళన చేయడంతో స్పందించి విద్యార్థులత మాట్లాడారు. గత ప్రభుత్వ విధానాలే గురుకుల పాఠశాలల్లో సమస్యలకు కారణమని ఆరోపించారు. ఎక్కడ ఏచిన్న విషయం జరిగిన ప్రతిపక్షాలు దానిని రాజకీయం చేస్తూ రాద్ధాంతం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని వారు విద్యార్థులకు హామీ ఇచ్చారు.

పారిన తంగళ్లపల్లి వాగు

కొందుర్గుకు రాకపోకలు బంద్

కొందుర్గు, ఆగస్టు 31, (ప్రభాతవార్త) : గతరాత్రి నుంచి కురిసిన వర్షానికి తంగళ్లపల్లి వాగు ప్రవహించటంతో మండల కేంద్రానికి రాకపోకలు బంద్ అయ్యాయి. శనివారం తెల్లవారుజాము నుంచి మండలంలో నిరవధికంగా వర్షం కుర్సింది. దాంతో మండలంలోని చిన్న చితుక ఒడుకల నుంచి నీరు బయటకు రావడంతో వాగులోకి చేరి ఆ నీరు అంతా తంగళ్లపల్లి వాగులోకి ప్రవేశించటంతో ఉధృతంగా నీరు పారింది. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ రమేష్‌కుమార్ వాగు వద్దకు వెళ్లి రెండు వైపుల రోడ్డుకు అడ్డంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను అడ్డంగా పెట్టించారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని అక్కడ కాపులా ఉంచారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. శనివారం తంగళ్లపల్లి వాగు ప్రవహించటంతో ఆగిర్యాల, వెంకిర్యాల, పాత ఆగిర్యాల, కాస్లాబాద్, కొల్లూరు తదితర గ్రామాలతో పాటు మహబూబ్‌నగర్ కొందుర్గుకు రాకపోకలు నిలిచిపోయాయి.

గురుకులాలను భ్రష్టుపట్టిస్తున్న ప్రభుత్వం

విద్యార్థినులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు బాధాకరం

సిఎంను ప్రశ్నించిన మాజీ మంత్రులు హరీష్‌రావు, సబితాఇంద్రారెడ్డి

విద్యార్థినులను ఓదార్చుతున్న మంత్రులు హరీష్‌రావు, సబితాఇంద్రారెడ్డి

శంషాబాద్, ఆగష్టు 31, ప్రభాతవార్త : విద్యాశాఖపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా గురుకుల పాఠశాలలు బ్రష్టు పట్టిపోతున్నాయని రాష్ట్ర మాజీ మంత్రులు హరీష్‌రావు,సబితాఇంద్రారెడ్డి రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆందోళన వ్యక్తి చేశారు. శంషాబాద్ మండల పరిదిలోని పాలమాకుల కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు శుక్రవారం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో స్పందించిన రాష్ట్ర మాజీ మంత్రులు హరీష్‌రావు,సబితాఇంద్రారెడ్డి యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి శనివారం పాశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న పరిస్థితులపై విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మీడితో మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై చిన్నచూపు చూస్తుందని దీని కారణంగానే గురుకుల పాఠశాలలు అస్తవ్యస్థంగా మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు కన్నీళ్ల పర్యంతమై తమ సమస్యలను వివరించారని అన్నంలో పురుగులు పప్పులో పురుగులు వస్తున్నాయని మిగతా సరుకులు కూడా నాసిరకంగా ఉన్నాయని వారు తెలిపారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు అందర్నీఏకపక్షంగా ఇతర ప్రాంతాలకు బదిలీ చేసి కొత్తవారిని నియమించాలని హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బూర్కుంట సతీష్ దిద్యాల శ్రీనివాస్ మోహన్‌రావు చక్రధర్ రెడ్డి కావలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన రిలేషన్ ఉద్యోగి జ్ఞానేశ్వర్ నదంపతులను సత్కరించిన కలెక్టర్

ఉద్యోగంలో బాధ్యతంగా పని చేసినప్పుడే సంతృప్తి : కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యయుతంగా పని చేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తిని కలుగజేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదేవిధంగా కాన్ఫరెన్స్ హాలులో ఉద్యోగ పదవీ విరమణ పొందిన జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం పబ్లిసిటి అసిస్టెంట్ జ్ఞానేశ్వర్‌కు జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పదవి విరమణ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. పదవీ విరమణ సందర్భంగా కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు అధికారుల మన్ననలు పొందడమే కాకుండా వ్యక్తిగత సంతృప్తిని కలగజేస్తుందని అన్నారు.ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అయినప్పుటికి ఎన్నో సంవత్సరాలుగా సహ ఉద్యోగులతో పనిచేసే క్రమంలో బాధను కలిగించడం సహజమని ఆయన అన్నారు. 30 సంవత్సరాలుగా పబ్లిసిటి అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన జ్ఞానేశ్వర్‌ను తమ అభీష్టం మేరకు ఫోటోగ్రఫీలో తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని అదేవిధంగా తన జీవితంలో కుటుంబంతో సుఖసంతోషాలతో గడపాలని కలెక్టర్ అభిలాషించారు.ముందుగా పదవి విరమణ పొందిన మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్‌ను జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్‌ను అధికారులు, పాత్రికేయులు,సహచరులు ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబందాలు అధికారి చెన్నమ్మ, డివైఎస్ఓ హనుమంతరావు,డిఎస్సిడిఓ మల్లేశం,మెప్మా పిడి రవి కుమార్, మాజీ డిపిఆర్ఓ నర్సింలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆక్రమణలపై చర్యలేవీ?

వెంచర్ రోడ్లు ఖతం చేసినా కనిపించలేదా : బిజెపి నేతల ధ్వజం

మేడ్చల్, ఆగస్టు 31. ప్రభాతవార్త : అధికార బలంతో తన ఇష్టారాజ్యంగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి వెంచర్ రోడ్ల ను కబ్జా చేసి తను అనుకున్న విదంగా భవణాలు నిర్మి స్తూ ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలి టీలోని కండ కోయ గ్రామ శివారులో మాజీ మంత్రి, ప్రస్తుత మేడ్చ ల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబానికి చెందిన సీఎంఆర్ కళా శాల ప్రాంగణానికి అనుకుని ఉన్న స్థలంలో లే అవుట్ చేసి 20 సంవత్సరాలకు ముందు అప్పట్లో వెంచర్ ఏర్పడింది. కాగా దానిని ఆసరాగా చేసుకుని తమకు పనికి వస్తుందనె నేపంతో కళాశాల యాజమాన్య సభ్యులు వెంచర్‌లోని ప్లాట్ల యాజమానులను నయానా భయాన్నో ఒప్పించి లేదా బ యపెట్టి వెంచర్‌లోని ప్లాట్లను కొనుగోలు చేశారు. ప్రస్తుతం అక్కడ సుమారు 2 వేల గజాలకు పైగా స్థలంలో బారీ హాస్టల్ సముదాయాన్ని నిర్మించారు. వాస్తవికంగా వెంచర్ లో ప్లాట్లు తీసుకుంటే అక్కడ ఉన్న రోడ్లను అలాగే వదిలి ప్లాట్ల గృహ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. కాని మొత్తం ఆ వెంచర్‌లో గల ప్లాట్లను ఒక్కడే కొనుక్కుని అక్కడ ఉన్న రోడ్లను కూడ ద్వంసం చేసి మొత్తం స్థలాన్ని కలిపి గృహసముదాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ప్లాట్లు మొత్తం సీఎంఆర్ కళాశాల యాజమాన్యం కొన్నప్పటికిని రోడ్లు కూడ కబ్జా చేసి యదేచ్చగా అక్కడ నిర్మాణాలు చేపడుతుంటే స్థానిక మున్సిపల్ అధికారులు ఏమి చేస్తు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీఎంఆర్ కళాశాలల ప్రాం గణంలో చేపడుతున్న నిర్మాణాలలో ఎన్నో లొలుగులు ఉ న్నా గత ప్రభుత్వ హయంలో మంత్రిగా కొనసాగిన మల్లారెడ్డికి నాటి నుండే బయపడే అధికారులు ఏమి చేయక తాత్సారం వహిస్తున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి మల్లారెడ్డి గతంలో ఎన్ని ఆక్రమణలకు పాల్ప డినా పట్టించుకునే నాథుడే లేకపోయినా నేడు ఆయనే ఎమ్మెల్యేగా ఉండటంతో ఇప్పుడు కూడ అధికారులు అతనికే వత్తాసు పలుకుతూ అక్రమణలకు ఊతమిస్తున్నారనే వాద నలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ భర్త శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే మల్లారెడ్డికి బావమరిది కావడంతో అయన కనుసన్నలలోనె మెలుగు తూ బావ కన్నులలో ఆనందం చూడాలనె చందంగా వ్యవ రిస్తున్నారని, ఎన్ని లొసుగులు ఉన్నా పట్టించుకోకుండా ఆయన ఆక్రమణలకు బావమరిది ఊతమిస్తున్నారనే వాద నలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఉన్న అక్రమ ఆరోపనలను పరిశీలించి ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని స్థానికులు ఎదురు చూస్తున్నారు. కాని బీఆర్ఎస్ హయంలో నాడు మంత్రిగా కొనసాగిన మల్లారె డ్డిని విమ ర్శించిన కాంగ్రెస్ నాయకులు నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే మల్లారెడ్డికి తొత్తులుగా మారి ఆమ్యామ్యా లకు అలవాటు పడ్డారనె విమర్శలు వినిపించడం గమ నార్హం. మున్సిపల్ వైస్ చైర్మన్‌కు ఈ భవణ నిర్మాణ విషయంలో ముడుపులు అందినట్లు ఆరోపనలు వినిపిస్తున్నాయి.

ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆక్రమణలను సిఎం రేవంత్‌రెడ్డి పట్టిచ్చుకోవాలి : బిజెపి నాయకుడు వెంకటేష్

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆక్రమణలను సీఎం రేవం త్‌రెడ్డి పట్టించుకోరా అని బిజెపి నాయకుడు వెంకటేష్ అన్నాడు. మల్లారెడ్డి ఆక్రమణలకు పాల్పడి స్థలాలను కబ్జా చేశారని గతంలో ఎంపీగా ఉన్న సమయంలో సీఎం రేవం త్‌రెడ్డి ఎన్నో ఆరోపనలు చేరారని, నేడు సీఎం పదవిలో ఉన్న ఆయన ఎమ్మెల్యే చేసిన కబ్జాలపై, ఆక్రమణలపై పట్టించుకోవాలని కోరాడు.

మున్సిపల్ అధికారులు పరిశీలించాలి : కౌన్సిలర్

నిబంధనలకు విరుద్దంగా సీఎం కళాశాల యాజమాన్యం నిర్మాణాలు చేపడుతున్నట్లు ఫిర్యాదు లు వచ్చాయని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ రజితా వెంకటేష్ అన్నారు. వెంచర్‌లో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు తన దృష్టికి కూడ వచ్చిందని, ఈ విష యంపై అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి.

రిటైర్మెంట్ అయిన అధికారులు పోలీస్ కుటుంబంలో భాగమే : ఎస్పీ

రిటైర్ అయిన ఉద్యోగులను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : సుధీర్గ కాలంగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న సబ్ ఇన్స్‌పెక్టర్ యాదయ్య,అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎండి యాకూబ్ అలీల పదవి విరమణ కార్యక్రమం జిల్లా కార్యాలయంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా,జ్ఞాపికలతో సత్కరించి భాజాభజయింత్రులతో ఘనంగా ఏర్పాటు చేశారు.పదవి విరమణ పొందుతున్న యాదయ్య,ఎండి యాకూబ్ అలీలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పోలీస్ డిపార్ట్‌మెంట్ లో పోలీస్ కానిస్టేబుల్‌గా భర్తీ అయి యాకూబ్ అలీ ఏఎస్ఐగా,యాదయ్య ఎస్ఐలుగా పదోన్నతి పొందిన పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పలు పోలీస్ స్టేషన్‌లలో పలు రకాలుగా విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....ప్రతి ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పక ఉంటుందని ఇద్దరు అధికారులు విధుల పట్ల అంకిత భావంతో ఉండి వారి యొక్క పూర్తి సర్వీస్ కాలంలో ఎటువంటి రిమార్క్ లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం అనేది గొప్ప విషయం పోలిస్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తూ రిటైర్మెంట్ అయిన అధికారులు కూడా పోలీసు కుటుంబంలో భాగమే అని పదవి విరమణ పొందిన అధికారులకు ఏదైనా అవసరం ఉన్న నేరుగా సంప్రదించి మాట్లాడాలని సుధీర్గ కాలంగా పోలీస్ డిపార్ట్‌మెంట్ నందు విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,డిటిసి డిఎస్‌పి విజయ్ కుమార్,ఏఓ జ్యోతిర్మని,ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐలు, ఎస్ఐలు జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్ పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

కొందుర్గు, ఆగస్టు 31, (ప్రభాతవార్త) : మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విఆర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమృత జోసెఫ్‌తో పాటు వైద్య సిబ్బంది మోడల్ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 592 మంది విద్యార్థులుండగా 506 మందికి వైద్య చికిత్స చేసి మందులు పంపిణీ

గణేష్ మండపాలపై ప్రత్యేక నిఘా పెట్టండి

-రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

-పెండింగ్ కేసుల సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ అనురాధ

మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ అనురాధ

హుస్నాబాద్‌రూరల్,ఆగస్టు31,ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా గ్రామాలలో ఏర్పాటు చేయబోయే గణేష్ మండపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ శ్వేత అధికారులను ఆదేశించారు.శనివారం రోజున సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో హుస్నాబాద్ పెండింగ్ కేసులపై ఎసిపి,సిఐ.ఎస్ఐలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఆయా మండలాలు,గ్రామాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతీ రోజు సాయంత్రం ఇన్ఫోర్స్‌మెంట్ వర్క్ వాహనాలను కచ్చితంగా తనిఖీలు చేయాలన్నారు.వినాయక చవితి,మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా ప్రతీ పోలీస్ స్టేషన్‌లో కమిటీల మీటింగ్‌లు నిర్వహించాలన్నారు.పెండింగ్ కేసులను వెంటనే డిస్పోజల్ చేయాలని,ఒక వ్యక్తిపై చార్జ్‌షీట్ ఓపెన్ చేసే ముందు పూర్తి వివరాలు,బందువుల వివరాలు,ఇంట్రాగేషన్ రిపోర్టు తీసుకుని ఓపెన్ చేయాలన్నారు.పోలీస్ స్టేషన్‌లలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు.తమ సర్కిల్ పరిధిలో ప్రతీ నెలా రివ్యూలు నిర్వహించాలని సంబందిత ఎసిపిలకు సూచించారు.స్టేషన్‌లలో ఉన్న క్రేమ్ వెహికిల్ కోర్టులో డిస్పోజల్ చేయాలన్నారు.వాహనాలు అప్పగించడంలో నిర్లక్యం వహించవద్దన్నారు.గంజాయి కేసుల్లో నిందితులపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలన్నారు.విధి నిర్వహణలో ఆలసత్వం వహించవద్దని,ఆలస్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశ ంలో హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్,సిఐలు కోండ్ర శ్రీనివాస్,శ్రీనుఎస్బి సిఐ ఎర్రల కిరణ్,కంట్రోల్‌రూం సిఐ మల్లేశం,ఐటి సెల్ ఎస్ఐ నరేందర్‌రెడ్డి,ఎస్ఐలు తోట మహేష్,విజయ్‌భాస్కర్,రాజు,షేక్‌మహబూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానం

నర్సాపూర్ ఆగస్టు 31. ప్రభాతవార్త:

నూతనంగా ఏర్పడిన కౌడిపల్లి డిగ్రీ కళాశాలలో పనిచేయుటకు అతిథి అద్యాపకుల పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరకాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కౌడిపల్లి డిగ్రీ కళాశాలలో తెలుగు ,ఇంగ్లీష్, ఎకనామిక్స్, కామర్స్, కెమిస్ట్రీ, బొటనీ, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికషన్ అధ్యా పకుల పోస్టులను భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపా రు. ఈమేరకు ఈ పోస్టులకు దరఖాస్తులు చేసుకోదలిచివారు సం బందిత సబ్జెక్ట్ ల్లో నెట్,సెట్ పిహెచ్‌డీ కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పిజీ లో 50 శాతం , ఇతర అభ్యర్థులు 55 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు.ఈ మేరకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 3 సా యంత్రం 5 గంటల లోపు మెదక్ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అశ్రిత్‌కుమార్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 31,ప్రభాతవార్త :

సిద్దిపేట మున్సిపల్ నూతన కమిషనర్‌గా అశ్రిత్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన కె.ప్రసన్నరాణి వరంగల్ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు.ఆమె స్థానం లో హైదారాబాద్ జిహెచ్ఎంసిలో పని చేస్తున్న సంధ్యను కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేయడంతో ఆమె బాధ్యతలు స్వీకరించలేదు. దీంతో డీఈగా పని చేస్తున్న ప్రేరణకు ఇంచార్జి కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు.ఈక్రమంలో కల్వకుర్తి కమిషనర్‌గా పని చేస్తున్న అశ్రిత్ కుమా ర్‌ను సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం, ఆగస్టు31 ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాలని, మందుల కొరత రానీయొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని పురవీధుల గుండా తిరుగు తూ కుండీలు, డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. అలాగే పరిసరాలను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులతో మాట్లాడారు. మెడికల్ స్టోర్ రూమ్‌ను పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రానున్న 72 గంటలు భారీ వర్షాలు ఉన్న కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అంటు వ్యాధులు రాకుం డా చర్యలు తీసుకోవాలని, వైరల్ ఫీవర్, డెంగూ, మలేరియా లాం

ఆరోగ్య కేంద్రంలో రోగితో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

టివి రాకుండా మందుస్తు చర్యలు చేపట్టాలన్నారు. గుంతల్లో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్‌ను చల్లాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలని, ఇళ్లల్లో వాడే కూలర్స్, ఫ్రిజ్, ఏసీలలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలని, జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడు బడిన బావులు, కూలిపోయే స్థితిలో ఉనన ఇండ్లను తొలగిం చాలని, మలేరియా, డెంగీ, టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటిం చాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని తెలిపారు. అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండారాలకు దూరంగా ఉండి ప్రజల ఆరో గ్యాన్ని రక్షించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీహెచ్ఈవో మదన్‌మోహన్, పంచాయితీ కార్యదర్శి అంజయ్య, ఫార్మాసిస్ట్ సరిత, అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

-కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

-మండల స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి, ఆగస్టు31 ప్రభాతవార్త:

వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికా రులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకి రెడ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు పనిచేసే చోట కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని అన్నారు. మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాల

టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ని, అత్యవసర సేవలకు స్పందించి నరపజలకు సేవలు అందించాలని ఆదే శించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని, వర్షాలు, వరదలు సంభవించినప్పుడు లో లెవల్ కల్వర్టులు, నీరు చచేరిన రహదా రులు దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని పేర్కొన్నా రు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. పశువులను మేతకు బయటకు వదల కుండా ఇంటిపట్టేనే ఉంచాలని, వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వ్యవసాయ పనులకు వెళ్లొద్దన్నారు. జిల్లాలో మండలాలు లోతట్టు ప్రాంతాల్లో ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. రాబోయే రెండు, మూడు రోజులు చాలా కీలకమ అధికారులు అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమ త్తం చేసి ముంపుకు గురయ్యే గ్రామాల నరపజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి ప్రజలు నివాసం ఉండకుండా తరలింపు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా అంటూ ఎప్పటిక ప్పుడు తనకు నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయి లో అత్యవసర సమయాలలో వినియోగించుకునే విధంగా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లా స్థాయిలో 939194225424 గంట లు పనిచేయు విధంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్ర జలు ఏదేని అత్యవసర సేవలకు కంట్రోల్ రూం నెంబర్లకు కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ప్రత్యేక అధికా రులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండల కే ంద్రంలో డసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధ ర్ రెడ్డి తో కలిసి సింగిల్ విండో నూతన గోదామును ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సింగిల్ విండో నూతన గోదాము ప్రారంభం

తలకొండపల్లి,ఆగష్టు 31, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కే ంద్రంలో నాబార్డ్ నిధుల నుంచి నిర్మించిన సింగిల్ విండో నూతన గోదామును శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువ ర్ధన్‌రెడ్డి డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి వైస్ చైర్మన్ కూన రవికుమార్ సింగిల్ విండో డైరెక్టర్లలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఫర్టిలైజర్ ధాన్యం కొనుగోలు క్రాప్ లోన్ల విషయంలో సహ కరిస్తున్న తలకొండపల్లి సొసైటీ అధ్యక్షుడు కేశవరెడ్డిని అభినందించడం జరిగిం ది. డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు పెద్ద మొత్తంలో క్రాప్‌లో న్ అందించాలని దానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా డిసిసి చైర్మన్ మావిళ్ల విష్ణువ ర్ధన్‌రెడ్డి జిల్లా డైరెక్టర్ గంగ వెంకటేష్ సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి వైస్ చైర్మన్ కూన రవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్‌రెడ్డి మాజీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మోహన్ రెడ్డి అంజయ్య మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు మాజీ ఎంపిటిసి లు రమేష్ రాములు అంబాజీ శ్రీనివాసమూర్తి శతాబ్ది టౌన్స్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి రేణురెడ్డి చిన్న హరి మోహన్‌రెడ్డి అజీజ్ సింగిల్ విండో డైరెక్టర్లు రాజురెడ్డి వెంకటరెడ్డి శిరీష కృష్ణయ్య సింగిల్ విండో సీఈవో ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

దొంగతనాల నివారణకు కట్టుదిట్టమైన తనిఖీలు

-ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు

-అనుమానితులు, కొత్త వ్యక్తుల కదలికల సమాచారం తెలియజేయాలి

-జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు31 ప్రభాతవార్త:

దొంగతనాల నివారణకు కట్టుదిట్టమైన తనిఖీలు చేస్తున్నామని, ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు చేశామని, అనుమానితులు, కొత్త వ్యక్తుల కదలికల సమాచా రం తెలియజేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. దొంగత నాలు, నేరాల నిర్మూనలకు, శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో తనిఖీలు, కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రామ్‌లో భాగం గా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. శనివారం మెదక్ పట్టణం, మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌ల పరిధి లోని అవుసులపల్లి వద్ద మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణ సీఐ నాగరాజు, మెదక్ రూరల్ ఎస్ఐ మురళి, హవేళిఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది మొత్తం 45 మంది పోలీసు అధికారులతో ఆకస్మి కంగా కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించి సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే డయల్ 100కు గానీ, సంబంధిత పోలీసు అధికారులు ఫోన్ చేస్తే వెంటనే చర్యలు చేపడుతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వల్ల దొంగతనాలు, నేరాల రేటు తగ్గుతుందని, ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. నేరా

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగు తుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కలిగి ఉండాలని, చిన్న పిల్లలకు వాహనాల ఇవ్వరాదని, మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా మెదలాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవ ర్తించడం, వారిని మానసికంగా, శారీరకంగా హింసించిన వారి పట్ల చట్టప రంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలు, కాలనీల్లో మరిం త స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందన్నారు.



పొంగిపొర్లుతున్న పరిగి పెద్దవాగు

పరిగి, ఆగస్టు31 ప్రభాతవార్త:

వికారాబాద్ జిల్లా పరిగిలో నిన్న రాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షానికి పొంగిపొర్లుతున్న పరిగి పెద్ద వాగు పరిగి నస్కల్ వికారాబాద్ రహదారిలో అంతరాయం ఏర్పడింది. పరిగి పెద్దవా గు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పరిగి -వికారాబాద్ రూట్ పోలీసులు బంద్ చేశారు. వికారాబాద్ నుంచి పరిగి కివస్తున్న పరిగి నుంచి వికారాబాద్ వెళ్లేవారు మన్నేగూడ నుంచి రాకపోకలు చేయాలని సూచించారు. వాగు పొంగడంతో అంతరాయం ఏర్ప డింది. వాగు తగ్గాక రాకపోకలు చేయాలని పోలీసులు హెచ్చరించారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ సేవలు ప్రశంసనీయం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి,ఆగష్టు 31, ప్రభాతవార్త : కల్వకుర్తి నియోజకవర్గ స్థాయిలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సేవలు ప్రశంసనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని రామకృ ష్ణాపురంలో హనుమాన్ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి సందర్శించారు. 50 సార్లు రక్తదానం చేసిన యువ కులను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఘనంగా సన్మా నించారు. ఈ శిబిరంలో 35 మంది రక్తదానం సేకరించినట్లు పిఆర్ఓ పాష తెలిపారు. 143 వ సారి రక్తదానం చేసిన పి అంజిరెడ్డిని ఎమ్మెల్యే సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దోనాదుల మహేష్ గట్ల కేశవరెడ్డి జిల్లా చైర్మన్ జూలూరి రమేష్ ఓంకారం అంజయ్య సునంద సభ్యులు మోహన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి బల్‌రెడ్డి యాట నరసింహ శ్రీశైలం గౌడ్ లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాష పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక దృష్టి సారించాలి

సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

-వైద్యులకు జిల్లా కలెక్టర్ క్రాంతి సూచన

కంది, ఆగస్టు 31, ప్రభాతవార్త: ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యులు ప్రత్యేకంగా దృష్టిని సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ మండలంలో సుడిగాలి పర్యట న చేశారు. కందిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రెవిన్యూ కార్యాలయం, సబబ్ రిజిస్టార్ కార్యాలయం, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడి అందుతున్న వైద్య సేవల పై ఆరా తీశారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు వైద్యులు, వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ప్రయివేటు ఆసుపత్రు ల వైపు చూడకుండా వైద్య సేవలు అందించాలన్నారు. రెవిన్యూ కార్యాల యంలోని రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ధరణి ఫిర్యాదులు వెంటనే పరిష్కారం అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తహసీల్దార్ విజయలక్ష్మిని ఆదేశించారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు ఆక్రమణ కు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు. జిల్లా సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను పరిశీలించి విద్యార్థి నులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని, ఉన్నతులుగా ఎదగాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ మహేందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, డాక్ట ర్లు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వర్షాకాలం దృష్ట్యా వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి ఆవరణలో నిల్వ నీరు ఉంచొద్దని. .నిల్వ నీరు ఉండడంతో దోమలు అభివృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదాకరమైన వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. డెంగ్యూ, మల రేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. భోజనం చేసిన తర్వాత

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. రోబోటిక్,కంప్యూటర్,సైన్స్ ల్యాబ్‌లను పరిశీలించారు.అనంతరం నాసార్‌పురలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను పరిశీ లించారు. ఆమె వెంట ఇంచార్జి కమిషనర్ ప్రేరణ, శానిటరీఇన్స్‌పెక్టర్ వనిత తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలి

పరిగి, ఆగస్టు31 ప్రభాతవార్త: కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట ఎస్సీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిచేసిన ప్రత్యేక అధికారి రాజారత్నం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని తాజాగా ఉండే కూరగా యలను మాత్రమే వండాలని పరిసర ప్రాంతాలలో ఎక్కడ కూడా నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వేడి నీళ్లను కాచుకుని తాగాలని భోజనం చేసే ముందు ప్రతి ఒక్కరూ చేతులను శానిటైజర్ తో కానీ డెటాల్‌లోగానిక శుభ్రంగా కడుకోవాలని పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని ఆయన అధికారులకు సూచించారు.

నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా రామకృష్ణారావు

నర్సాపూర్ అగస్టు 31. ప్రభాతవార్త : నర్సాపూర్‌మున్సిఫల్ కమీష నర్ గా రామకృష్ణావు బదిలీ పై వచ్చారు. కాగా ఇంతకు ముందు నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన జైత్‌రా మ్‌నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ క్రమంలో ఇప్పటి వరకు మున్సిఫల్ కమీషనర్ గా పని చేసిన జైత్‌రామ్‌నాయక్ హైద్రాబాద్ ప్రదాన కార్యాలయానికి అటా చ్ చేస్తు ఆయన స్థానంలో జీహెచ్ఎంసి హైద్రాబాద్ నుండి రామ కృ ష్ణారావు నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్‌గా బదిలీపై వచ్చారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎంపిడివో నరసింహులు ఎంపిపో సఫి ఉల్ల ఖాన్

ధారూర్,ఆగష్టు 31, ప్రభాతవార్త : కురుసున్న భారీ వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడివో నరసింహులు మండల పంచాయ తీ అదికారి సఫీ ఉల్లాఖాన్ సూచించారు. శనివారం మండల పరిధి లోని ధారూర్ స్టేషన్ -దోర్నాల గ్రామాల మధ్యఉన్న అసంపూర్తి వంతెన వద్ద ఉధ్రిక్తంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. తాత్కా లికంగా వేసిన మట్టిరోడు కొట్టుకుపోయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగులు కుంటలు చెరువుల దగ్గర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 31, ప్రభాతవార్త: సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని 6 మంది లబ్దిదారులకు రూ.2 లక్షల 63 వేల రూపాయిల సిఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దారాసింగ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, జిల్లా ఉపాధ్యాక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు,జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు కిరన్, మాజీ యంపిటిసి శంకర్, రాములు నాయక్, సీనియర్ నాయకులు ఉప్పరి మల్లేశం, ఆనందచారీ, మదనంతాపూర్ చవాన్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ.. మండల వ్యవసాయాధికారులు సర్వే

రైతులు నుండి వివరాలు సేకరిస్తున్న ఏఓ శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు, ఆగస్టు30, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రూ.2లక్షల రుణమాఫీలో అర్హత ఉండి మాఫీ కానీ రైతుల వివరాలను శనివారం మండల వ్యవసాయాధికారులు సర్వే నిర్వహించారు. మండల పరిధిలోని మంగళపల్లి, చింతలపల్లి గ్రామాల్లో ఏఈ శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో అధికారులు పర్యటించి రుణమాఫీ కొరకు ఎదురుచూస్తున్న రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ నిర్ధారణ, బ్యాంక్‌లో ఉన్న రుణం, వంటి వాటి వివరాలు సేకరించారు. రైతుల్లో ఉన్న అపోహాలు, అభద్రతభావాలకు సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈసంధర్భంగా ఏఓ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సోమవారం మండల పరిధిలోని కోనాపూర్, సీతారాంనగర్‌తండా గ్రామాల్లో పర్యటించి కుటుంబనిర్ధారణ వివరాలు సేకరిస్తామన్నారు. రుణమాఫీ కానీ రైతులు అందుబాటులో ఉండి వివరాలు ఇవ్వాలని సూచించారు.

ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకి సేవ

ఆయలంలో పల్లకి సేవల చేస్తున్న భక్తులు

షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 31, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సోలిపూర్ శివారులో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా శనివారం స్వామి వారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహాన్ని పల్లకిలో మోస్తు శ్రీ రామ జయరామ, జయ జయ రామ అంటూ భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి ఆటపాటలతో భజనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి రావు, రాఘవేంద్ర ఆచార్యలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన రామచంద్రయాదవ్ మంజుల దంపతులు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలంగౌడ్ అన్నదానం చేసిన దంపతులను, దేవాలయ అభివృద్ధికి విరాళాలు అందజేసిన భక్తులను ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంతరావు, అన్నారం రఘుగౌడ్, గడ్డమీద రమేష్‌ము దిరాజ్, శ్రీశైలంయాదవ్, రఘునందన్‌రెడ్డి, లక్ష్మణ్, బచ్చన్న, కిషన్‌నాయక్, రాఘవేందర్, సుప్ప నర్సింలు, శ్రీనివాస్, నారాయణ, వీర్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

38వ సారి రక్తదానం చేసిన కార్మిక నేత ప్రభాకర్ రావు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 31) : మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామానికి చెందిన శివ ముదిరాజ్ ఈనెల 27వ తేదీన రాజాపూర్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మహబూబ్‌నగర్ ఎస్‌వీఎస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. శనివారం అత్యవసరంగా శస్త్రచికిత్స నిమిత్తం బీ నెగిటివ్ రక్తం కావాల్సి రాగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్‌ను సంప్రదించగా ఎస్‌వీఎస్ హాస్పిటల్‌కు వెళ్లి రక్తదానం చేశారు. 38వ సారి రక్తదానం చేసిన కార్మిక నేత పినపాక ప్రభాకర్ రావు పలువురు అభినందించారు.

రక్తదానం చేస్తున్న ప్రభాకర్ రావు

ఘనంగా విశ్వభారతి జూనియర్ కళాశాల కల్చరల్ ఫెస్ట్

ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 31) : తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విశ్వభారతి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఎన్నో కలలుకని తల్లిదండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారని అన్నారు. కాబట్టి విద్యార్థులు ఇప్పుడు నిర్లక్ష్యంతో ఉంటే జీవితమంతా ఇబ్బంది పడతారని, కావున క్రమశిక్షణతో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని అన్నారు. అదేవిధంగా చెడు వ్యసనాలకు లోను కాకుండా విద్యార్థులు ఉన్నత లక్ష్యం వైపు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. దీంతో పాటు కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా ఇంటర్ విద్యారంగంలో మంచి ఫలితాలు సాధిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని, బోధనా సిబ్బందిని ఆయన అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ వి.శివకుమార్, కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ

ప్రోటోకాల్ ఉల్లంఘన..వేదికపై పార్టీల నేతలు

కార్యకర్తలతో కిక్కిరిసిన హాలు..లబ్దిదారులకు ఇబ్బందులు

ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం లబ్దిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ పథకం కింద ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, ఘట్‌కేసర్ రూరల్ మండలానికి సంబంధించి మొత్తం 49 మందికి చెక్కులు మంజూరు అయ్యాయి. ఈమేరకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు విచ్చేసి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి ఆడపిల్ల పెళ్లిళ్లకు ప్రభుత్వం కెఎల్, ఎస్‌ఎం పథకం ద్వారా లబ్దిదారులకు రూ.1,00,116లు చొప్పున ఆర్థిక సాయంగా అందిస్తున్నది. లబ్దిదారులకు చెక్కులు మంజూరు చేసి కొన్ని నెలలు గడుస్తుండటంతో రాజకీయ కారణాలతో పంపిణీ చేయకుండా ఆలస్యం చేసినట్లుగా తెలుస్తోంది. కాగా చెక్కుల పంపిణీ వేదికపై అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే ఉండి లబ్దిదారులకు అందజేయాల్సి ఉండగా ప్రోటోకాల్ ఉల్లఘించారు. సమావేశపుహాలులో రెవెన్యూ అధికారుల అజమాయిషీ లేకపోవడంతో రాజకీయపార్టీల కార్యకర్తలు ఇష్టానుసారంగా లోపలికి ప్రవేశించి కుర్చీలలో కూర్చున్నారు. దీంతో సమావేశం హాలు అధికారులకు నిలబడే స్థలం కూడా లేక కిక్కిరిసిపోయింది. ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ కూడా వేదికపై కుర్చొని చెక్కులను అందజేయడం విమర్శలకు తావిచ్చింది. బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో వచ్చి లబ్ధిదారులు కుర్చొవడానికి, రాకపోకలకు ఇబ్బం దులు కల్గజేశారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు వజ్రేశ్‌యాదవ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు ఆయా పార్టీల కార్యకర్తలు పాల్గొనడంతో మండల కార్యాలయం పార్టీ సమావేశాన్ని తలపించింది. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్య యాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మండల ప్రత్యేకాధికారి-డిఆర్‌డిఓ సాంబశివరావు, ఇంచార్జ్ తహశీల్దార్ టి.రాజేందర్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రమేశ్, ప్రధాన కార్యదర్శులు రాధాకృష్ణ, కొండల్‌రెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు వెంకటేర్‌రెడ్డి, అంజనే యులు, సాయిరెడ్డి, మహేశ్, సొసైటీ డైరక్టర్ ధర్మారెడ్డిమాజీ ఎంపిటిసీలు, మాజీ సర్పంచులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీరు సరఫరా చేసే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

షాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త : మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన దూసరికుంట తండాలో అక్రమంగా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్న వ్యక్తి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దూసరకుంట తండావాసులు శనివారం తహసీల్దార్ అన్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తండావాసులు మాట్లాడుతూ....తండాకు చెందిన విస్లావత్ కిషన్ తన పొలంలోని బోరుబావి నుండి నీటిని పారిశ్రామికవాడలో పలు కంపెనీలకు రోజుకు 50ట్యాంకర్లు అమ్ముకుంటున్నాడు. దీని ద్వారా మిగిత రైతుల బోరుబావిలో నీటినిల్వ తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తండాలో నుండి వాటర్ ట్యాంకర్ అతివేగంగా వెళ్లడం ద్వారా రోడ్లన్ని పాడై, డ్రైనేజీ పాడవుతుందన్నారు. కావున అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తండావాసులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తండావాసులు గోపాల్‌నాయక్, సేవ్య, చందు, మోహన్, శంకర్ తదితరులు ఉన్నారు.

సహృదయ శీలి ఎంపీడీవో శరత్ చంద్రబాబు

మాజీ జడ్పీటీసీ పి.వెంకట్‌రాంరెడ్డి



రిటైర్డ్ ఎంపీడీవో శరత్ చంద్రబాబును సన్మానిస్తున్న వెంకట్‌రాంరెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 31) : ప్రభుత్వ ఉద్యోగిగా ఎన్నో ఏళ్ళ తరబడి ప్రజలకు చక్కని సేవలను అందించి పదవీ విరమణ పొందుతున్న బాలానగర్ ఎంపీడీవో దండు శరత్ చంద్రబాబును సహృదయ శీలిగా ఫరూఖ్‌నగర్ మాజీ జెడ్పీటీసీ పి. వెంకట్‌రాంరెడ్డి కొనియాడారు. శనివారం దండు శరత్ చంద్రబాబు పదవీ వివరణ సందర్భంగా బాలానగర్ మండల కార్యాలయానికి వెళ్ళి ఆయనను శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఎంపీడీవోల సంఘం నాయకులు భీష్మ రామకృష్ణ, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న దండు శరత్ చంద్రబాబు విధి నిర్వహణలో ఎలాంటి మచ్చ లేకుండా పూర్తి ఉద్యోగాన్ని చేశారని అన్నారు. ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు మరోవైపు సామాజిక బాధ్యతలతో లయన్స్ క్లబ్ ద్వారా, అదేవిధంగా ఆధ్యాత్మిక రీతిలో దేవాలయాలకు విరాళాల రూపంలో ఎన్నో సేవలు చేశారు. ఎంపీటీసీల సంఘం రాష్ట్ర నాయకులు బీష్మ రామకృష్ణ మాట్లాడుతూ శరత్ చంద్రబాబు లాంటి అధికారులు ఈ సమాజంలో అరుదుగా ఉంటారని పేర్కొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మేడ్చల్, ఆగస్టు 31. ప్రభాతవార్త : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యసాధన కోసం కృషి చేయాలని మేడ్చల్ ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎసిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు ఈ వయసులో చెడుకు ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని ఏది మంచి ఏడి చెడు అని విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్‌లో పరిచయం లేని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, అనుకున్న లక్ష్యాలను చేరుకునే విదంగా పట్టుదలతో ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సిఐ సత్యనారాయణ, కళాశాల కరస్పాండెంట్ కమలాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ దేవరాజ్, యాజమాన్య సభ్యులు గనేష్, సత్యనారాయణ, మంజుల, ప్రకాష్, రామ్ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

బైండోవర్ కేసులు ఎత్తివేయాలి

మాడ్గుల,ఆగష్టు31,ప్రభాతవార్త: తమ భూమి లాకుని తమపైనే బైండోవర్ కేసులు పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు మాడ్గుల అంబెద్కర్,పూలే విగ్రహాల వద్ద భాదితులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని పాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కోరుకోరు ముత్తయ్యకు ఆరు సంతనం కాగా వారి ఆస్తిలో సర్వే నెంబర్193,194లో బాగా పరిష్కరం కాకుండానే 1.20గుంటల పోలం వారిలో ఒక్క కుమారుడు వెంకటయ్య మరియు వారి కుటుంబ సభ్యులు అక్రమంగా అప్పటి విఆర్ఓ సీతరాంరెడ్డితో అదనంగా పట్టా చేయింకున్నారు.ఈ విషయంపై మాడ్గుల తహసీల్దార్ ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు.పోలంలో అక్రమంగా రాయికడీలు నాటి ముళ్ల కంచే వేయశారని ఇబ్రహీంపట్నం ఎసిపి ఫిర్యాదు చేయగా తమపైనే 13మంది రైతులపై బైండోవర్ కేసులు నమోదు చేశారని రైతులు కోరుకోరు అంజయ్య,దయకర్,శ్రీను,మత్తయ్య,అల్లాజీలు వాపోయారు.తమపై నమోదు చేసిన బైండోవర్ కేసులు ఎత్తివేయాలి కోరారు.

విద్యార్థుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేదిలేదు

- ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల నాయకులు

గురుకుల పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు.

షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 31, (ప్రభాతవార్త) : ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు అన్నంలో పురుగులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తే వారిపట్ల అమానుషంగా ప్రవర్తించిన తీరు బాధకరమని, విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తే సహించేదిలేదని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు. పాలమాకుల కస్తూర్భా విద్యాలయాంలో జరిగిన సంఘటనకు సంఘీభావంగా విద్యార్థులకు మద్దతుగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిలు పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థి సంఘాల నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ... విద్యార్థుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకొమని, అందుకు బాధ్యులైన కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుందామని పాఠశాలను సందర్శిస్తే విద్యార్థులను గదుల్లో పెట్టి తాళం వేస్తున్నారని, బయట వారికి ఏమైన చెపితే టీసీ ఇచ్చి పంపిస్తామని విద్యార్థులకు బయబ్రాంతులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. గురుకుల విద్యాలయాల్లో పేద విద్యార్థులు చదువుకుంటారని, అలాంటి వారిపై ఇలా వ్యవహరించడం బాధకరమైన విషయమని, వారు చదువుకోవడమే తప్పు అన్నట్లు ఇక్కడి నిర్వహకులు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా విద్యార్థుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి శివ, విద్యార్థి సంఘం నాయకులు సంతోష్‌నాయక్, నరేష్, ఆమేర్, రమేష్ పాల్గొన్నారు.

సీజిఆర్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి

కడ్తాల్,ఆగష్టు 31 ప్రభాతవార్త : కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో ఎన్విరాన్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అయిన ఎర్త్ సెంటర్‌లో రాజ బహదూర్ వెంకటరమణరెడ్డి ఉమెన్స్ కాలేజ్ నారాయణగూడ విద్యార్థులు ఎర్త్ సెంటర్‌లో పర్యావరణ అనుకూలంగా అనేక విషయాలపై తెలుసుకున్నారు. కార్యక్రమంలో సుస్థిర అభివృద్ధి, పర్యావరణ అనుకూల జీవన విధానంపై లీల లక్ష్మారెడ్డి సంస్థ అధ్యక్షురాలు విద్యార్థులతో పంచుకున్నారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ స్వచ్ఛతపై జెఎస్ఆర్ అన్నమయ్య క్లుప్తంగా వివరించారు. ఔషధ మొక్కల గురించి పూర్తి వివరణ ఇచ్చారు. తదనంతరం విద్యార్థులందరికి నేచర్ వాక్‌లో భాగంగా అడవిలోనికి తీసుకువెళ్లి అక్కడి పరిస్థితులను విద్యార్థులకు రజనీకాంగ్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఆర్‌బివిఆర్‌ఆర్ ఫ్యాకల్టీ డా.ఎ.రజిని, హెచ్‌డి, డా.ఎ. కవిత, డా. రావికిరణ్, రిమా, విద్యార్థులు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలసభ భవితకు సోపానం

బాలసభలో పాల్గొన్న విద్యార్థులు

కడ్తాల్,ఆగష్టు 31 ప్రభాతవార్త : పట్టణంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం బాలసభ నిర్వహించారు. వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలసభ ఏర్పాటు చేయగా, విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది. బాలసభలో విద్యార్థులు డీఈఓ, ఎంఈఓ, హెచ్ఎంలుగా వ్యవహరించి పలు అంశాలపై ప్రసంగించారు. ఆటపాటలతో సందడి చేశారు. హాస్యకథలతో సభలో నవ్వులు పూయించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధి శ్రావ్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఎస్‌సీఆర్ మజ్దూర్‌యూనియన్‌లో చేరికలు

ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త: దక్షణ మధ్య రైల్వే కార్మిక సంఘం ఎస్‌సీ, ఎస్‌టీ, సంఘం ఆఫీస్ బేరర్, క్రీయాశీలక సభ్యులు మజ్దూర్ యూనియన్‌లో చేరారు. ఘట్‌కేసర్‌లో జరిగిన బ్రాంచ్ 5వ బీఈసీ కార్యక్రమంలో దక్షణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిహెచ్.శంకర్‌రావు, డివిజన్ కార్యదర్శి పి.రవీందర్‌ల సమక్షంలో వారు చేరారు. ఎస్‌సీ, ఎస్‌టీ కోశాధికారి ఎం.శ్రీకాంత్, విజయ్‌కుమార్ రంజన్, ఆక్టివ్ సభ్యులు పి.సంతోష్, ఎస్ అండ్ టి టెక్నికల్ విభాగం ఘట్‌కేసర్ బ్రాంచీలో చేరారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పి.రవీందర్, బ్రాంచ్ చైర్మన్ టి.విజయ్‌కుమార్, బ్రాంచ్ కార్యదర్శి బొల్లెపల్లి శ్రీనివాస్, ఆఫీస్ బేరర్లు ఎ.ప్రవీణ్‌కుమార్, బి.హరికృష్ణ, ఆకుల శ్రీనివాస్, ఆర్ఎస్.కిరణ్, సిహెచ్.అన్నపూర్ణ, వై.వెంకటేశ్వర్లు, ఎం.వేణు, వి.అశోక్, కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు

ఘట్‌కేసర్, ఆగష్టు 30, ప్రభాతవార్త: విద్యార్థులు స్వీయప్రేరణ కల్గిఉండటం ద్వారా అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి వీలు ఉంటుందని జెఎన్‌టీయూహెచ్ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆశారాణి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ ఆశారాణి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం ద్వారా విజయవంతమైన కెరీర్ మార్గం నిర్దేశం అవుతుందన్నారు. సంస్కృతి గ్రూపు విద్యాసంస్థల చైర్మన్ ఎవి.రమణారెడ్డి మాట్లాడుతూ నిరంతరం మెరుగుదల, విజయాన్ని నిర్ధారించడానికి అధ్యాపకులు, సంస్థ నుంచి క్రమం తప్పకుండా ఫీడ్ బ్యాక్ తీసుకోవడం చేయాలన్నారు. కళాశాల డైరక్టర్ డాక్టర్ ఎం.రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ కార్యక్రమాలు, వనరుల ద్వారా విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి సంస్థ కట్టుబడి ఉందన్నారు. గౌరవ అతిథి ఎడిఆర్ఐఎస్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ నోవాలిన్ జాకబ్‌తో పాటు ప్రిన్సిపాళ్లు, ఆయా విభాగాధిపతులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య ప్రాధాన్యత, కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేశారు. సందర్భంగా ముఖ్యఅతిథిని చైర్మన్ సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ ఎం.రాజేశ్వర్‌రెడ్డి, కళాశాల సలహాదారులు డాక్టర్ భాగ్యరాజ్, డ్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి నీలంసింగ్, అధ్యాపకులు, 900 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకున్నది.

డబ్బులు ఇవ్వనందుకు యువకుడు అదృశ్యం

ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త: తల్లిదండ్రులు మందలించడంతో ఓయువకుడు ఇంటి వెళ్లిన పోయిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ చందుపట్లగూడకు చెందిన కంభం భాస్కర్‌రెడ్డి కుమారుడు భానుప్రకాష్‌రెడ్డి (24) తల్లిదండ్రులతో గొడవపడి ఇంటి వెళ్లి పోయి తిరిగి రాలేదు. భానుప్రకాష్‌రెడ్డి బిటెక్ పూర్తి చేసి గత రెండు సంవత్సరాలుగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. రెండు నెలల క్రితం హైదరాబాద్‌కు వెళ్లి ఏదైనా ఉద్యోగం చూసుకుంటానని, హస్టల్‌లో గాని మిత్రుని గదిలో ఉంటానని చెప్పి బైక్, లిప్టాప్‌లను తీసుకొని వెళ్లాడు. ఈనెల 25న అర్ధరాత్రి ఒంటిగంటకు నడుచుకుంటూ ఇంటి వచ్చాడు. తల్లిదండ్రులు బైక్, ల్యాప్‌టాప్ ఎదని ఎందుకు నడుచుకుంటూ వచ్చావని ప్రశ్నించగా కుదువ పెట్టినట్లు తెలిపారు. డబ్బులు ఇస్తే వాటిని తీసుకొని వస్తానని చెప్పడంతో తల్లిదండ్రులు మందలించారు. డబ్బులు ఇవ్వకపోవడంతో భాను ప్రకాష్ ఇంట్లో నుంచి వెళ్లి పోయి పోన్ స్విచ్ ఆఫ్ చేయగా అతని కోసం తల్లిదండ్రులు, బంధువులు అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ శేఖర్ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

ఎన్ఎన్ఆర్‌లో స్టార్టప్ ఐడీయాస్‌పై పోటీలు

**ఘట్‌కేసర్, ఆగష్టు 31

శ్రీసాయి శివరామాంజనేయ స్వామి దేవాలయం పక్కన మంచినీటి బోరు మోటార్‌వద్ద బురదమయంగా మారిన దృశ్యం

పారిశుధ్యలోపం.. ప్రబలుతున్న విషజ్వరాలు

ప్రత్యేక అధికారులు జర పట్టించుకోండి

నందిగామ, ఆగష్టు 31, ప్రభాతవార్త : పేరు గొప్ప ఊరు దిబ్బగా మారింది నందిగామ మండల కేంద్రం పరిస్థితి. స్థానిక శ్రీసాయి శివరామాంజనేయ స్వామి దేవాలయం పక్కన ఉన్న మంచినీటి బోరు పంపు వద్ద పారిశుధ్యం లోపించి బురదమయంగా మారి వచ్చిపోయే బాటసారులకు ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తిన పట్టించుకునే దిక్కే కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సమీపించినందున విషజ్వారాలు ప్రబలే ఆస్కారం ఉన్నందున ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు చెబుతున్న పెడచెవిన పెట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎమ్మార్వోపై ఆర్డీవోకు ఫిర్యాదు

నందిగామ, ఆగష్టు 31, ప్రభాతవార్త : నాల కన్వర్షన్ ఇవ్వడంలేదని నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన కావలి లత అనే మహిళ శనివారం స్థానిక నందిగామ ఎమ్మార్వోపై ఆర్డీవోకు ఫిర్యాదు చేసింది. చేగూరు శివార్లో ఉన్న తన రెండు గుంటల భూమికి నాల కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఇవ్వడం లేదని ఆమె ఆర్డీవోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై స్థానిక ఎమ్మార్వో స్పందిస్తూ వివాదాస్పదమైన భూమిపై ఇదివరకు వారి కుటుంబీకులు నాలా కన్వర్షన్ ఇవ్వద్దని ఫిర్యాదులు ఇచ్చారని ఇటి భూమిపూ సమగ్ర విచారణ జరుపుతున్నామన్నారు.

సీజినల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఎంపిడివో నరేందర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో నరేందర్ రెడ్డి,ఎంపిఓ శ్రీలత,వైద్య అధికారి రాజ్యలక్ష్మి

యాచారం ఆగస్టు31,ప్రభాతవార్త : ఎడతెరుపు లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండి సీజినల్ వ్యాధులపై నివారణకు పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎంపిడివో నరేందర్ పేర్కొన్నారు.యాచారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిడివో నరేందర్ రెడ్డి,ఎంపివో శ్రీలత,డాక్టర్ రాజ్యాలక్ష్మి,మండల ప్రత్యేక అధికారితో కలిసి సెక్రటరీలు,ఏఎన్ఎంలు ,మిషన్ భగీరథ,సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టే విషయాలపై సమగ్రవంతంగా చర్చించారు.ప్రజల సహకారంతోనే సమస్యలు పరిష్కరం అయితావని అధికారులు సలహాలు,సూచనలు పాటించి సీజన్‌ల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు తెలియజేయాల్సిన క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యత వహించి ప్రజలను చైతన్య పరచాలని ఆదేశించారు.

చినుకు పడితే బడి చిత్తడే..!

కోట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో చేరిన వర్షం నీరు

కోట్‌పల్లి,ఆగస్టు 31, ప్రభాతవార్త; చదువుకునేందుకు బడి ఉన్నా చినుకు పడితే చిత్తడే..బడికంటే గుడి బెటర్ అనుకుంటున్నారు. ఈ పాఠశాల విద్యార్థులు ఉదయం కుర్షిన వర్షానికి కోట్‌పల్లి మండల కేంద్రంలోని ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవరణలో వర్షం నీరు చేరింది.పాఠశాలలో వర్షం కారణంగా వర్షం నీరు చేరి పూర్తిగా బురధమాయంగా తయ్యారైంది. విద్యార్థులు వర్షం పడితే పాఠశాలకు రావలంటే ఇబ్బందులకు గురి అవుతున్నారు. వర్షం నీరు పాఠశాల అవరణలో నీరు చేరడంతో అక్కడే పాఠశాల గదిలోనే ఉపాధ్యాయులు విద్యాభ్యాసం చేయించారు.పాఠశాలకు సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షం కురిసినప్పుడల్లా నీరు నిలిచిపోతుంది. దీంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులు పాఠశాల గదికి వేళ్ళలంటే వర్షంలో బండలు వేసుకోని గదిలోకి వేళ్ళడం జరుగుతుందని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల అవరణలో వర్షం నీరు చేరకుండా శాశ్వత పరిష్కరం చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

గణేష్ భక్తులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

పూడూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త : వినాయక చవితి పండుగ సందర్భంగా పూడూరు మండలం పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించే వినాయక విగ్రహాల అనుమతికోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని భక్తులకు చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి దరఖాస్తు కాఫీఒకదానిని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలని వివరించారు.

చదువుతో పాటు చట్టాలపై అవగాహన అవసరం

-విద్యార్థులకు సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ

జహీరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త; చదువుతో పాటు విద్యార్థులు చట్టాలపై అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందని సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ సూచించారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ జహీరాబాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంఆర్‌హెచ్‌ఎస్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి సూరి కృష్ణ హాజరై విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండేందుకు చట్టాలపై అవగాహన అవసరమని, సమస్యలు వస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పడుతాయన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, శ్రీనివాస్‌ఖన్నా, న్యాయవాదులు సందీప్ కుమార్, ప్రవీణ్‌కుమార్, లీగల్ సర్వీసెస్ సిబ్బది పాల్గొన్నారు.

ఆ పోలీస్ స్టేషన్ రూటే సపరేటు

దొరికిన దొంగకు రాచమర్యాదలా?

నందిగామ పోలీస్‌స్టేషన్‌పై సర్వత్రా విమర్శలు

నందిగామ, ఆగష్టు 31, ప్రభాతవార్త : కనిపించే మూడు సింహాలు చట్టానికి న్యాయానికి ధర్మానికి ప్రతికలైతే కనిపించని ఆ నాలుగో సింహమే రా పోలీస్ అనే పవర్ ఫుల్ డైలాగ్ అందరికీ తెలిసిందే. పోలీస్ అంటేనే ధైర్యం నమ్మకం భరోసా ఇవి కొరవడినప్పుడు ప్రమాదకరం పైగా ప్రజల్లో అభద్రతాభావం ఏర్పడుతుంది. షాద్‌నగర్‌లో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించారనే ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం పాఠకులకు విధితమే. ఈ కేసులో ఒక డిటెక్టివ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు మరికొంతమంది పోలీస్ సిబ్బంది బలయ్యారు. ఈ ఘటనతో పోలీసులు కాస్త మెతక పడ్డారని అనిపిస్తుంది. గ్రామాల్లో దొంగతనాలు చోటు చేసుకుంటున్న బాధితులు ఫిర్యాదులు చేస్తున్న పోలీసులు చూసి చూడనట్లుగా మనకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దొంగతనానికి వచ్చిన దొంగను రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులకు పట్టించిన దొంగను రాచమర్యాదలతో ఇంటికి పంపడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా గత నెల 24న

తాటిగడ్డ తండా వద్ద పట్టుకున్న దొంగను పోలీసులకు అప్పగిస్తున్న దృశ్యం

చాకలిదానిగుట్ట తండా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ ఇంట్లో దొంగతనానికి వచ్చిన యువకుడిని రెడ్ హ్యాండ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అతని వద్ద చాకు, మూడుజతల బట్టలు ఏడు ఆధార్ కార్డులు ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయమై ఆరా తీస్తే అతనిపై శంషాబాద్ పోలీస్టేషన్లో కేసు ఉన్నట్లు కనుగొన్నారు. ఇదొక్కటే కాదు తండాలో 5, నందిగామలో మూడు దొంగతనాలు జరిగినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన విషయమై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌ను వివరణ కోరగా దొంగతనాల ఫిర్యాదులు వచ్చిన మాట నిజమేకాని వాటిని అగ్గి కోణాల్లో విచారిస్తున్నామని తెలుపడం కోస మెరుపు.

వర్షానికి పారుతున్న రావిర్యాల వాగు

వర్షానికి పొంగిపొర్లుతున్న వాగులు

జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 31,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి వాగులువంకలు పొంగిపారుతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి కురిసిన అడపదడప వర్షాలకు వాతవరణం చల్లప డింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు వర్షం కురువడంతో చెరువలలోనికి నీరు చేరుకుంటుంది. మండలంలో మూడు సెంటిమీర్ల వర్షపాతం నమోదు అయినట్లు తహసీల్దారు జగదీశ్వర్ తెలిపారు. గర్రంపల్లి గ్రామంలో ఒక ఇళ్లు వర్షానికి కూలిపోయిట్లు ఆయన పెర్కొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న లారీ యాజమానులు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు, ఆగస్టు 30, (ప్రభాతవార్త) : ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వానికి కొంత భారం తగ్గించటముతో లారీ యాజమానులు భాగస్వాములు అవుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొందుర్గు, చౌదరిగూడెం మండలాల లారీ ఓనర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన నూతన కార్యాలయానికి ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లారీ యాజమానులు వృత్తి క్షణం, క్షణం భయం భయంలాంటిదన్నారు. ఎన్నో ఒడిదుడుకులు, కష్ట నష్టాలు ఎదుర్కొంటునే స్వయం ఉపాధితో పాటు ఎంతో మందికి బతుకు దేరువు కల్పిస్తున్న ఘనత లారీ యజమానులదేనని కొనియాడారు. లారీ యాజమానుల ఇబ్బందుల దృష్ట్యా పరిశ్రమల యాజమానులు, రవాణా, పోలీస్‌శాఖల అధికారులు వారికి సహకరించాలని ఆయన సూచించారు. అందరూ యాజమానులు కలిసి సంఘాని ఎన్నుకొని, ఆఫీసును ఏర్పాటు చేసుకోవటం శుభసూచికమన్నారు. లారీ యాజమానుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ యాజమానుల సంఘం ఉపాధ్యక్షుడు సయ్యద్ సాధీక్, మండల శాఖ అధ్యక్షులు ఎం.డి. అబేద్, ఉపాధ్యక్షులు ఎం.డి.ఖలీం, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ శర్ఫూద్దీన్, సభ్యులు ఎం.నర్సింలు, ఎం.డి. ఆసీఫ్, ఎం.డి.ఇబ్రహీం, నాజీమ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు రాజేష్‌పటేల్, దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కావలి యాదయ్య, కె.రాములుగౌడ్, మాణయ్య, ఎం.ప్రవీణ్‌గౌడ్, మంగులాల్, చేవేళ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు... పట్టుబడ్డ మద్యం గుట్కాలు

షాపుల్లో తనిఖీలు చేస్తున్న పోలీసులు, పట్టుబడిన మద్యం, గుట్కాలు

కొందుర్గు, ఆగస్టు 30, (ప్రభాతవార్త) : మండల కేంద్రంలో గురువారం రాత్రి బెల్టు షాపులు, పాన్‌షాపుల, కిరాణదుకాణాలలో తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు. షాద్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కొందుర్గులోని బెల్టు షాపులు, కిరాణం, మొబైల్, పాన్‌షాపులలో ఆకస్మిక తనిఖీలు చేయగా మద్యం బాటిల్లు, గుట్కా ప్యాకెట్లు లభించినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి,తోటకూర వజ్రేశ్‌యాదవ్,వెంకటనర్సింహ్మారెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ మధుకర్‌రెడ్డి

మూడుచింతలపలిలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

శామీర్‌పేట, ఆగస్టు 31, ప్రభాతవార్త

మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేధిక భవనంలో కళ్యాణలక్ష్మి చెక్కులను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల వారికి 56మందికి కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులు మంజూరు కావటంతో ఆ చెక్కులను వారు విచ్చేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకం కింద ఒక్కొక్కరికి లక్షా116రూపాయల చొప్పున 56మందికి చెక్కులను మల్లారెడ్డి, వజ్రేశ్ యాదవ్‌లు అందజేశారు. మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్. మదుకర్‌రెడ్డి, మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి, డిటి నాగజ్యోతి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు జామ్ రవి, యు.రాంచందర్, పి.నాగరాజు, అఖిలేశ్‌రెడ్డి, గౌస్ పాష, నాయకులు యాదగిరి, వేణు, శ్రీకాంత్‌రెడ్డి, మహేశ్, నర్సింలు, లక్ష్మారెడ్డి, పలువురు నాయకులు, కొందరు పంచాయతీల కార్యదర్శిలు, ఆర్ఐలు,సిబ్బంది,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

గాలి గోపురం నిర్మాణం పనుల ప్రారంభం

శ్రీవిష్ణు,శివాలయం గాలి గోపురం నిర్మాణం పనులను ప్రారంభించిన వజ్రేశ్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న చైర్మన్, సభ్యులు, నాయకులు

శామీర్‌పేట, ఆగస్టు 31, ప్రభాతవార్త

ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయం ప్రాంగణం ద్వారంపై గాలి గోపురం నిర్మాణ పనులను టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని, శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని వారితో పాటు పలువురు దర్శించుకుని పూజలు చేశారు. ఆ తరువాత గాలిగోపురం నిర్మాణ పనులకు ముహూర్తం చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఉద్దెమర్రిలో పూర్వం నుంచి ఉన్న అక్కన్న,మాదన్నల హయాంలో నిర్మించి ఉన్న దీనిలో శ్రీవిష్ణు,శివ ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీభవానిరామలింగేశ్వరస్వామిలు కొలువుధీరి ఉండి భక్తులకు నిత్య దర్శనం ఇస్తున్నట్లు, ఈ ఆలయ అభివృద్ధి కోసం తన పూర్తి సహకారం ఉంటుందని, పురాతన కట్టడాలతో ఆలయం ఉన్నందున మరింత అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్తానని అన్నారు. ఆలయ ప్రాంగణంలో గాలిగోపురం నిర్మాణం దాతలతో పాటు భక్తులందరిని భాగస్వాములను చేస్తూ నిర్మాణ పనులు చేపట్టటం అభినందనీయమన్నారు. సుమారు 2వేల మందితో ప్రతి ఒక్కరు వెయ్యి పదహారు రూపాయలు (రూ.1,016) చేయూత నివ్వటానికి దాతలుగా అవకాశం కల్పించటానికి నిర్ణయించటం అభినందనీయమని, దాతలతో పాటు తాను, అదే విధంగ భక్తులు అందరు కూడ చేయూత నివ్వటానికి తన వంతు కృషి చేస్తానని తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. గ్రామ మాజీ సర్పంచు డి.వెంకటేశ మాట్లాడుతూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గాలిగోపురం నిర్మాణంలో దాతలతో పాటు భక్తుల అందరికి చేయూత నివ్వటానికి అవకాశం కల్పిస్తూ 1,016రూపాయలు 2వేల మంది ద్వారా సేకరించి తీసుకుని సుమారు ఆ 20లక్షల రూపాయలతో గాలిగోపురం నిర్మాణం పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూర వజ్రేశ్‌యాదవ్‌తో పాటు డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ఉమామహేశ్వరి, సభ్యులు రవీందర్‌గౌడ్, ఎస్.రాజిరెడ్డి,బి.రమేశ్, ఆలయ పూజారి వెంకటేశ్వరశర్మ, మాజీ సర్పంచులు డి.వెంకటేశ, పి.బాలనర్సింహ్మ, నాయకులు దర్గా దయాకర్‌రెడ్డి, మండల నాయకులు ఎన్.విష్ణుగౌడ్, బి.నర్సింలు యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, శ్రవణ్, జైపాల్‌రెడ్డి,మహేశ్, నర్సింలు, జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిరైతుకు రుణమాఫీ

డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు31, ప్రభాతవార్త: ఎన్నికల ముందు రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతిరైతుకు రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందని, రైతన్నలు ఆందోళనలు చెందవలసిన అవసరం లేదని ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని డీసీసీబీ బ్యాంక్‌ను శనివారం చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి సందర్శించారు. మొదటిసారి ఆమనగల్లుకు విచ్చేసిన చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డికి ఆమనగల్లులో ఘనస్వాగతం లభించింది. చైర్మన్ రాక పురష్కరించుకుని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, మేనేజర్ గోపాల్‌తో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం బ్యాంక్ పనితీరు, పలు విషయాలను వివరించారు. ఈసంధర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ బ్యాంక్ ద్వారా రూ. 2లక్షల లోపు ఉన్న 34731 మంది రైతులకు 206.39 కోట్ల రూపాలయల రుణమాఫీ జరిగిందన్నారు. సాంకేతిక లోపాలు, ఇతరత్ర కారణాల మూలంగా ఇంకొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేకపోయిందని, లోపాలను సరిదిద్దడానికి అధికారులు కృషి చేస్తున్నారని వివరంచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని అర్హులైన ప్రతిరైతుకు రుణమాఫీ చేస్తామని, అధైర్యపదవద్దన్న విషయాన్ని రైతులు గుర్తుంచుకోవాలని సూచించారు. కాగా ఆమనగల్లు డీసీసీబీ బ్యాంక్ ద్వారా 17కోట్ల బంగారం రుణాలు అందించామన్నారు, ధీర్ఘకాలిక పంట రుణాలు, రూరల్ ఏరియాలో 10లక్షల వరకు హౌసింగ్ లోన్ ఇవ్వడం జరుగుతుందని, రైతు కుటుంబంలోని విద్యార్థుల ఉన్నత చదువులకు రూ. 35లక్షల విద్యా రుణం అందించే సౌకర్యం ఉందని ఆయన వివరించారు. అంతేకాకుండా డైరీ, మత్సకార రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. డీసీసీబీ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపీరాజు, బ్యాంకు సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఆమనగల్లులో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌కు స్వాగతం పలుకుతున్న డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్త

మోత్కుపల్లిలో రేషన్‌కార్డు లేని రైతుల వారి కుటుంబాల నిర్ధారణ చేస్తున్న ఏఈఓ సందీప్

రుణమాఫీపై రేషన్ కార్డులులేని కుటుంబాల నిర్ధారణ : ఏఈఓ

కోట్‌పల్లి,ఆగస్టు 31, ప్రభాతవార్త; రాష్ట్ర ప్రభుత్వం అదేశానుసారంగా రైతులు వివిధ బ్యాంకులల్లో పంట రుణాలను తీసుకోని రేషన్‌కార్డులు లేకుండా రుణమాఫీ వర్తించని రైతుల కుటుంబాల నిర్ధారణ చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు కోట్‌పల్లి, ఏఈఓ సందీప్ అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి, నాగసాన్‌పల్లి గ్రామాలల్లో పంచాయతీ కార్యాలయంలో గ్రామాలకు సంబందించి రేషన్‌కార్డులు లేని రైతుల కుటుంబాల నిర్ధారణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. కుటుంబంలో ఎంత మంది ఉంటే అన్ని ఆధార్‌కార్డులు, పట్టాదార్ పాసుపుస్తకం,తీసుకరావలన్నారు. పోటోలు దిగేందుకు గాను ఇద్దరు తప్పనిసరిగా ఉండలన్నారు. రుణం తీసుకున్న రైతులు మృతి చెందిన అ రైతు రేషన్‌కార్డు లేకున్నా అ ఇంటిలో ఒకరు ఉంటే ఒక్కరు అంతకు మించి ఉంటే ఇద్దరు తప్పని సరిగా పోటోలు దిగవలసి ఉంటుందన్నారు. ముందుగా మండలంలోని అన్ని గ్రామాల రైతుల వద్దకు వచ్చి కుటుంబ నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల వారిగా రైతులు వారి దగ్గర ఉన్న జాబితాలలో పేర్లు ఉన్న వారు మాత్రమే రావలన్నారు. పేర్లు లేని వారు వస్తే అప్‌లోడ్ చేయడం కుదరదని అన్నారు. మోత్కుపల్లి, నాగసాన్‌పల్లి సంబందించి మొత్తం 77, కుటుంబాల నిర్ధారణ చేయడం జరిగిందని ఇందులో 7, ఆధార్‌కార్డు ఇస్యూస్ ఉందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో రాంపూర్ ఏఈఓ నార్మద, మోత్కుపల్లి మాజీ ఉప సర్పంచు సురేష్, కారబార్ అశోక్, తదితరులు పాల్గొన్నారు,

వర్షపునీటితో డ్రైనేజీ పొంగకుండా చర్యలు: కౌన్సిలర్

మ్యాన్‌హోల్ తెరిచి డ్రైనేజీ శుభ్రం చేయిస్తున్న కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 31, ప్రభాత వార్త: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలు పొంగిపోర్లకుండా ముందస్తు నాళాలు శుభ్రం చేయించినట్లు కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు తెలిపారు. పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో స్థానిక కౌన్సిలర్, అసోసియేషన్ అధ్యక్షుడు అయిన హరిప్రసాద్‌రావు శనివారం కురిసిన వర్షానికి భూగర్భడ్రైనేజీ పొంగిపోర్లకుండా పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి డ్రైనేజీల మ్యాన్‌హోల్ వద్ద చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేయించినట్లు తెలిపారు.

పోచారం మున్సిపల్ కమిషనర్‌గా సాబేర్ అలీ నియమాకం

పోచారం మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎండీ సాబేర్ అలీ

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ కమిషనర్‌గా ఎండీ. సాబేర్ అలీ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ కమిషనర్‌గా పనిచేసిన పి. వేమన రెడ్డి పదవి విరమణ పొందడంతో ఘట్‌కేసర్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ. సాబేర్ అలీకి పోచారం మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు మున్సిపల్ సిబ్బంది తెలిపారు. కమిషనర్‌గా నియమితులు అయిన సాబేర్ అలీకి మున్సిపల్ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

అనుమానాస్పదస్థితిలో సుద్దగుంతలో పడి వ్యక్తి మృతి : ఎస్ఐ

పెద్దేముల్, ఆగస్టు 31, ప్రభాతవార్త: అనుమానస్పదస్థితిలో ఓ వ్యక్తి సుద్ద గుంతలో పడి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బండమీది రమేష్ (27) గత రెండు రోజుల నుంచి జ్వరంతో భాధపడుతున్నాడు. అయితే ఆగస్టు 30న తోటి కులస్థుడైన ఎర్ర వెంకటప్పతో కలిసి మద్యాహ్నం ఒకటి గంట సమయంలో చికిత్స కోసం పెద్దేముల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళినారు. అయితే అదే రోజు సాయంత్రం సమయంలో వెంకటప్ప తిరిగి గ్రామానికి వచ్చినాడు. నాగమ్మ తన కొడుకు రమేష్ ఎక్కడున్నాడని వెంకటప్పను అడుగగా రమేష్ బుద్దారం గ్రామంలోని అక్క వద్దకు వెళ్తానని చెప్పాడని ఆమేకు తెలిపాడు. అ